# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 10-06-2025** **సమయం : 1.20 గంటలు**

# ముఖ్యాంశాలు

1. **సబ్ కా సాత్ సబ్ కా వికాస్ లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని కేంద్ర బొగ్గుగనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి అన్నారు.**
2. **అన్నదాత సుఖీభవ పథకం కింద ప్రతి రైతు ఖాతాల్లో 20 వేల రూపాయలు జమ చేస్తామని క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వెల్లడించారు**
3. **వైద్య రంగంలో మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని విద్యుత్ శాఖమంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు.**
4. **రాష్ట్రంలో కొత్తగా రెండు వ్యర్ధనిర్వహణ కేంద్రాలను త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ పేర్కొన్నారు.**
5. **రాష్ట్రవ్యాప్తంగా బీఈడీ కోర్సులో ప్రవేశానికి నిర్వహించిన ఎడ్ సెట్ –2025 పరీక్ష 'కీ'ని విద్యాశాఖ ఈరోజు విడుదల చేసింది.**

=========================

సబ్ కా సాత్ సబ్ కా వికాస్ లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని కేంద్ర బొగ్గ గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి అన్నారు. ఎన్టీఆర్ జిల్లా విజయవాడలో పర్యటిస్తున్న ఆయన ఈరోజు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన 11 సంవత్సరాల వికసిత భారతదేశపు అమృత కాలం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..

..వాయిస్...32 సెకన్లు

--------------------------

ప్రజారోగ్యానికి వైద్య రంగంలో మౌలిక వసతుల కల్పనకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రాధాన్యమిస్తున్నాయని విద్యుత్ శాఖమంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. బాపట్ల జిల్లా అద్దంకిలో కోటిన్నర రూపాయలతో నిర్మించిన ప్రాధమిక ఆరోగ్యకేంద్రాన్ని జిల్లా కలెక్టర్ జె.వి.మురళితో కలిసి ఈరోజు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి సహాయ నిధి కింద అనారోగ్యంతో భాదపడుతున్న వారికి చెక్కులు అందజేశామని తెలిపారు. ప్రభుత్వాసుప్రతుల్లో నాణ్యమైన వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి వివరించారు.

--------------------------

---------------------------

రాష్ట్రంలో త్వరలో కొత్తగా రెండు వ్యర్థనిర్వహణ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ వెల్లడించారు. మహారాష్ట్రలోని పింప్రీ చించివాడ్ నగరపాలక సంస్థలో వ్యర్థనిర్వహణ కేంద్రాన్ని మంత్రి నిన్న సందర్శించారు. ఈ సందర్భంగా ప్రతి రోజూ చెత్త నుంచి 14 మెగా వాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తున్న ప్లాంట్ గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఇతర రాష్ట్రాల్లో పరిశీలన ద్వారా అత్యుత్తమ విధానాన్ని ఎంపిక చేయడంలో భాగంగా మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్‌లో పర్యటిస్తున్నామని వివరించారు. ఈరోజు ఉత్తరప్రదేశ్‌లోని లక్నోలో చెత్త నిర్వహణ విధానాలను పరిశీలిస్తామని మంత్రి తెలిపారు.

---------------------------

అన్నదాత సుఖీభవ పథకం కింద ప్రతి రైతు ఖాతాల్లో 20 వేల రూపాయలు జమ చేస్తామని క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం సంబేపల్లి మండలంలో రాయితీతో ప్రభుత్వం అందిస్తున్న వేరుశనగ విత్తనాలను రైతులకు మంత్రి ఈరోజు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ,

వాయిస్.. 24 సెకన్లు

---------------------------

రాష్ట్రవ్యాప్తంగా బ్యాచిలర్ ఆఫ్ ఎడ్యుకేషన్- బీఈడీ కోర్సులో ప్రవేశానికి నిర్వహించిన ఎడ్ సెట్ -2025 పరీక్ష 'కీ' ను ఈ రోజు విడుదల చేసినట్లు సెట్ కన్వీనర్ ఆచార్య ఏవీవీఎస్ స్వామి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రవేశ పరీక్ష కీ పై అభ్యర్థులకు ఏమైనా సందేహాలు, అభ్యంతరాలు ఉంటే ఈ నెల 13వ తేదీ లోపు తెలియజేయాలని సూచించారు.

---------------------------

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం యోగాంధ్ర-2025 పేరుతో నెలరోజులపాటు రాష్ట్ర వ్యాప్తంగా పలు కార్యక్రమాలను నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా గుంటూరు, శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు, శ్రీసత్య సాయి, శ్రీకాకుళం జిల్లాల్లో యోగా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్లు, స్థానిక అధికారులు, ప్రజలు పాల్గొని యోగాసనాలు వేశారు. యోగా రోజువారి జీవితంలో భాగం కావాలని విజయనగరం జిల్లా కలెక్టర్ బీఆర్ అంబేద్కర్ అన్నారు. ఎస్.కోట మండలంలోని చిన ఖండేపల్లి సత్య సాయి దివ్యామృతం ఆశ్రమంలో రాష్ట్ర స్థాయి యోగాంధ్ర కార్యక్రమాన్ని ఈరోజు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..

..వాయిస్...31 సెకన్లు

---------------------------

ఖరీఫ్ పంట కాలానికి సంబంధించి ముందస్తు ప్రణాళికలను సిద్ధం చేస్తున్నట్లు వ్యవసాయ శాఖ మంత్రి కె. అచ్చెన్నాయుడు తెలిపారు. విజయనగరం జిల్లా రామభద్రపురంలో ఆయన నిన్న పాత్రికేయులతో మాట్లాడుతూ, వరి విత్తనాలతో పాటు ఎరువుల కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. రైతులందరూ ఒకే

రకమైన పంట వేయకుండా, మార్కెట్ అవసరాలకు అనుగుణమైన పంటలను పండించాలని సూచించారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి వెల్లడించారు.

---------------------------

నంద్యాల జిల్లాలోని  మహానంది ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు. జిల్లాలోని  మహానంది క్షేత్రంలో నూతనంగా నిర్మిస్తున్న గదుల నిర్మాణానికి మంత్రి నిన్న భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయాల్లో పురాతన కట్టడాలను కాపాడేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. రాష్ట్రంలోని ఆలయ భూములు మాన్యం అన్యాక్రాంతం కాకుండా ప్రత్యేక చట్టం తెచ్చామని మంత్రి తెలిపారు.

---------------------------

గత దశాబ్ద కాలంలో భారత్ అనేక రంగాల్లో గణనీయమైన మార్పులు సాధించింది. సేవ, సుపరిపాలన, పేదల సంక్షేమం అనే అంశాల ఆధారంగా గత 11 సంవత్సరాలలో కీలక రంగాలలో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలపై ప్రాంతీయ వార్తా విభాగం ప్రత్యేక కథనాలను అందిస్తోంది. ఇందులో భాగంగా  పర్యావరణ పరిరక్షణ దిశగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి ప్రయత్నాల గురించి  ఈరోజు తెలుసుకుందాం.

వాయిస్...45 సెకన్లు

---------------------------

రాష్ట్రంలోని ప్రస్తుత వాతావరణ పరిస్థితి గురించి అమరావతిలోని భారత వాతావరణ కేంద్రం అధికారి ఎమ్. వెంకటరావు ఆకాశవాణి ప్రాంతీయ వార్తా విభాగానికి వివరిస్తూ..

వాయిస్...29 సెకన్లు

---------------------------

కొల్లేరు సరస్సును కాలుష్య రహితంగా  మార్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని  రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి చైర్మన్ పి.కృష్ణయ్య తెలిపారు. విజయవాడలో కృష్ణా,  ఏలూరు జిల్లాల అధికారులతో  నిన్న సమీక్ష సమావేశం నిర్వహించారు.  ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొల్లేరు సరస్సు పర్యావరణ సంరక్షణలో ప్రజలను భాగస్వామ్యం చేయనున్నామన్నారు. పారిశ్రామిక వ్యర్థాల నుండి సరస్సును కాపాడడంలో అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.  కొల్లేరు పరివాహ ప్రాంతాన్ని మ్యాపింగ్ చేసేందుకు అధికారులు ఆ ప్రాంతంలో క్షేత్రస్థాయిలో పర్యటించాలని సూచించారు.

=====================